విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 12, ఆగస్టు 2023

వీధిలైట్లు, కాలువలకు మరమ్మతులు చేయాలి

విశాలాంధ్ర-డోన్ : పట్టణంలోని వీధిలైట్లు కాలువ లను మరమ్మతులను ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం డోన్ పట్టణంలోని నక్కి రామన్నభవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ డోను పట్టణంలో చిగురమాను, పేట కొండపేట వార్డులో వీధిలైట్లు చాలా రోజుల నుంచికాలిపోయిన పట్టించుకునే నాథుడే లేడన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మేము అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని,డోన్ మున్సిపాలిటీ ఒక రోల్ మోడల్ అభివృద్ధి చేస్తున్నామని,ప్రభుత్వానికి ఉందని అనేక వాగ్దానాలు గొప్పలు చెప్పుకుంటున్న లోపల వార్డు సమస్యలను ఎంత దారుణంగా ఉన్నాయో వాటిని చూసి ఎంత అభివృద్ధి జరిగిందో పట్టణప్రజలకు తెలుసన్నారు.రాత్రి వేళలో వీధిలైట్లు లేక చీకటిలో బయటికి పోవాలంటే ప్రాణం అరచేతిలో పెట్టుకుని పోవాల్సిన పని వచ్చిందన్నారు.డోన్ పట్టణములో ప్లైఓవర్ మీద కరెంటు దీపాలు చాలా రోజులు నుంచి వెలగడం లేదన్నారు.కొండపేట, చిగురమాన్ పేట లో కొన్ని డ్రైనేజీ సౌకర్యం సక్రంగా లేదని వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిగురుమానపేట శాఖ కార్యదర్శి అబ్బాస్, కొండపేట శాఖ కార్యదర్శి కలచట్ల చంద్రశేఖరు, రంగ రత్నము, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

సహకార సొసైటీ సంఘాల చైర్మన్‌లు ఖరారు

విశాలాంధ్ర- నందికొట్కూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి సహకారంతో శుక్రవారం నందికొట్కూరు నియోజక వర్గంలోని అన్ని సహకార సొసైటీ సంఘాల చైర్మన్ లుగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాహ్మణ కొట్కూరు సొసైటీ చైర్మన్ గా ఎం సతీష్ కుమార్ రెడ్డి,, పిరు సాహెబ్ పేట సొసైటీ చైర్మన్ గా తమ్మిదల నాగ తులసి రెడ్డి, పగిడాల సొసైటీ చైర్మన్ ఎస్ రామచంద్ర రెడ్డి, నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్ రెడ్డి, 80 బన్నూరు సొసైటీ చైర్మన్ వై.వి వెంకటరమణ, నందికొట్కూరు సొసైటీ చైర్మన్ జి లక్ష్మీకాంతరెడ్డి, వేంపేంట సొసైటీ చైర్మన్ మచ్చ పెద్ద వెంకటస్వామి, మద్దూరు సొసైటీ చైర్మన్ గా గడ్డం కృష్ణారెడ్డి వీరు నూతనంగా ఎన్నిక కావడం జరిగింది. నూతనంగా ఎన్నికైన చైర్మన్ లకు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అభిమానులు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

హెడ్ రెగ్యులేటర్ నుండి దిగువకు నీరు విడుదల

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి భగవంతుని ఆశీస్సులు తోడుగా ఉన్నందున రాష్ట్రంలో ప్రజలకు నీటి సమస్యలు లేవని నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యేలు తోగురు ఆర్థర్ ,శిల్పా చక్రపాణి, రెడ్డి గంగుల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పోతిరెడ్డిపాడు నుండి నాలుగు గేట్లను బటన్ నొక్కి 2500 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ముందుగా గేట్లకు ఎంపీ ,ఎమ్మెల్యేలు, గ్రామ సర్పంచ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్ సి వెంకట రమణయ్య , ఈ ఈ మనోహర్ రాజు ఆధ్వర్యంలో స్విచ్ ఆన్ చేసి గేట్లను ఎత్తడంతో కృష్ణమ్మ దిగువకు పరుగులు తీసింది. ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి ఎమ్మెల్యేలు తొగూర్ ఆర్థర్, శిల్ప చక్రపాణి రెడ్డి గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలు సకాలంలో కురవడంతో రైతుల క్షేమం కోరి ముందుగానే నీటిని విడుదల చేయడం జరిగిందని వారున్నారు. రైతుల సాగు త్రాగు నీటి కోసం విడుదల చేయడం జరిగిందన్నారు. రైతన్నల తోడుగా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అనేక పథకాలు ప్రవేశపెట్టారని వారన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ నాగేంద్ర ,ఏ ఈ విష్ణువర్ధన్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు పల్లె శివానందరెడ్డి ,జంగాల పెద్దన్న, దేవ సహాయం, ఈదుల కరుణాకర్ రెడ్డి, ఉస్మాన్ భాష, తుడిచెర్ల గ్రామ సర్పంచ్ బాల మద్దిలేటి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సున్నా వడ్డీ పథకం కింద రూ.48.95 కోట్లు విడుదల

విశాలాంధ్ర - నంద్యాల : స్వయం సహాయక సంఘ మహిళల్లో ఆత్మ స్థైర్యాన్ని పెంచడం కోసం వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని మార్కెట్ చైర్మన్ పి.పి నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మండలం, జనుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ వేదిక ద్వారా వరుసగా నాలుగో ఏడాది స్వయం సహాయక సంఘాల మహిళలకు "వైఎస్సార్ సున్నా వడ్డీ" పథకం లబ్ది మొత్తాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేరుగా మహిళల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని లైవ్ ద్వారా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మార్కెట్ చైర్మన్ పి.పి నాగిరెడ్డి, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, హస్త కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, డిఆర్ఓ పుల్లయ్య, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ పి.పి నాగిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక ప్రగతి కోసం సున్నా వడ్డీ లబ్ది మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసి, రాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా నిలవడం గర్వించదగ్గ విషయమన్నారు. వరుసగా నాలుగో ఏడాది వైయస్సార్ సున్నా వడ్డీ పథకం కింద జిల్లా వ్యాప్తంగా పట్టణం, గ్రామీణంలో ఉన్న 36,626 స్వయం సహాయక సంఘాలకు గాను "సున్నా వడ్డీ" సాయం మొత్తం రూ.48.95 కోట్లను ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందన్నారు. మహిళ బాగుంటేనే ఇల్లు బాగుంటుందని తద్వారా గ్రామం, రాష్ట్రం, సమాజం బాగుంటుందని నమ్మి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన చేసి 90 శాతం పథకాలు మహిళల పేరిట అమలు చేస్తున్నారన్నారు.

అసంపూర్తిగా వంతెన నిర్మాణం

విశాలాంధ్ర - వెలుగోడు : పట్టణంలోని జమ్మినగర్ తండా అవతల గాలేరు వాగు పై నిర్మించిన వంతెన నిర్మాణం అసంపూర్తిగా ఉంది.గాలేరు వాగు అవతల గట్టుతండా, 1500 ఎకరాలు సాగుభూమి ఉంది. గాలేరు వాగుకు వరద వస్తే ప్రజలు దాటలేని పరిస్థితి ని గమనించి అప్పటి తెలుగు దేశం ప్రభుత్వం 4.5 కోట్లతో వంతెన నిర్మాణం చేపట్టింది.ఇప్పటి వరకు 3.5 కోట్లతో 117 మీటర్ల పొడవున వంతెన నిర్మించారు.ఇంకా రక్షణ గోడ నిర్మించాల్సి ఉంది.ప్రభుత్వం మారడంతో పనుల నిర్మాణం ఆగిపోయింది.త్వరగా పనులు పూర్తి చేసి,వంతెననిర్మాణంపూర్తిచేయాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

షైన్ నూతన ఆసుపత్రి ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల కరెంట్ ఆఫీస్ సమీపంలో ఊపిరితిత్తుల నిపుణులు డాక్టర్ ఫ్రాంక్ మోహన్, అత్యవసర చికిత్స నిపుణురాలు డాక్టర్ కిరణ్మయి, ఇంటెన్సివ్ కేర్ వైద్యులు డాక్టర్ దిలీప్ కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన షైన్ ఛాతి, అత్యవసర చికిత్స ఆసుపత్రిని శుక్రవారం ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి రవికృష్ణ ప్రారంభించారు. ఆసుపత్రిలోని ఐసీయూ, జనరల్ వార్డు, ఎక్స్ రే విభాగం, లేబరేటరీ, ఓపిడి విభాగాలను ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ జఫరుల్లా, కార్యదర్శి డాక్టర్ చంద్రశేఖర్, కోశాధికారి డాక్టర్ పనిల్, రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఐఎంఏ కార్యవర్గ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ ఫ్రాంక్ మోహన్ డాక్టర్ కిరణ్మయి

మాట్లాడుతూ ఊపిరితిత్తుల ప్రత్యేక చికిత్స విభాగం, దానితోపాటు అన్ని రకాల అత్యవసర చికిత్సల విభాగాలతో వెంటిలేటర్లు, మానిటర్లు, ఏర్పాటు చేసి ఆసుపత్రి నెలకొల్పామని దీని ద్వారా 24గంటలు అత్యవసర వైద్య సదుపాయాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

మిడ్ డే మీల్స్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ లకు వెళ్లి మిడ్ డే మిల్స్ కార్మికుల సమస్యలను ఏఐటియుసి మండల అధ్యక్షుడు వడ్డే మహేష్, రామకృష్ణ, సీపీఐ మండల నాయకులు సూర్యనారాయణ తదితరులు వెళ్లి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న గోరు ముద్ద పథకం కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాం న్నారు. పెరిగిన నిత్యవసర సరుకులకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచకుండా కార్మికులపై ఒత్తిడి చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మానసిక ఆందోళనకు గురి చేస్తున్నారన్నారు.మెస్ ఛార్జీలు పెంచడంతోపాటు కార్మికుల వేతనాలను పెంచాలని లేదంటే మిడ్ డే మిల్స్ డైరెక్టర్ కార్యాలయన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

దుర్మార్గుల పాలన అంతంకై...సీపీఐ బస్సు యాత్ర

విశాలాంధ్ర - నందికొట్కూరు : బీజేపీ ప్రభుత్వం నుంచి దేశాన్ని ,వైసీపీ

ప్రభుత్వం నుంచి ప్రజలను రక్షించుకోవాలనీ ఈ దుర్మార్గుల పాలన అంతమే నినాదంతో ఈ నెల 17న విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో బస్సు యాత్రను చేపట్టడం జరుగుతుందని కాబట్టి ఈ బస్సు యాత్రను ప్రజానీకం విజయవంతం చేయాలని సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణం లోని సీపీఐ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు రఘు రామమూర్తి, రమేష్ బాబులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలో వైసీపీ నాయకుల కుమ్ములాటలతో నియోజకవర్గ అభివృద్ధి చాలా వెనుకబడిందన్నారు. నియోజకవర్గంలో త్రాగు, సాగునీటి కష్టాలు చాలా ఉన్నాయని ఇక్కడి ప్రాంతం నుంచి నీళ్లు అన్ని ప్రాంతాలకు పోతున్నప్పటికీ ఇక్కడి ప్రాంత రైతాంగానికి ఇప్పటివరకు హంద్రీనీవా, కేసీ కెనాల్ కు సరైన సమయానికి నీళ్లు విడవకపోవడం ఇక్కడి పాలకుల నిదర్శనం అన్నారు. మిడుతూరు మండలం అలగనూరు రిజర్వాయర్ కట్ట తెగి ఐదు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇప్పటివరకు అధికార పక్షం పట్టించుకునే పాపన పోలేదనీ, కట్ట మరమ్మత్తులు చేయించే వరకు సీపీఐపోరాటం చేస్తుందన్నారు. పేరుకే దళిత నియోజకవర్గం నియోజకవర్గంలో దళితుల అభివృద్ధి ఏమి లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఐదు సంవత్సరాలు అవుతున్నప్పటికీ కనీసం నియోజకవర్గంలో వేయి ఎకరాలకు నీరు ఇచ్చిన పాపన పోలేదన్నారు. నియోజకవర్గంలో రోడ్ల దుస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న విధంగా తయారయిందన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కమ్యూనిస్టు పార్టీని ఆదరించాలని , సీపీఐ పక్క ప్రణాళికతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు పోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి నరేంద్ర మోడీ భజన చేస్తున్నటువంటి వైసీపీ, టిడిపి, జనసేన పార్టీలు రాష్ట్ర ప్రజానీకాన్ని మోసం చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ను గద్దె దించేందుకు ప్రణాళిక బద్ధంగా సెప్టెంబర్ ఒకటో తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదికగా నంద్యాల జిల్లా కేంద్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై రాష్ట్రస్థాయి సదస్సును ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సదస్సుకు వివక్ష పార్టీల రాజకీయ వ్యక్తులు, మేధావులు హాజరుకానున్నారన్నారు. సీపీఐ బస్సు యాత్ర నంద్యాల జిల్లా కు సెప్టెంబర్ 1,3 తేదీలలో రావడం జరుగుతుందని ఈ బస్సు యాత్రను అదే విధంగా రాష్ట్ర స్థాయి సదస్సును జిల్లా ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పగిద్యాల మండలం అధ్యక్షులు అబ్దుల్ మజీద్, మౌలాలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, మహానంది, దినేష్,, మహిళా సంఘం అధ్యక్షురాలు దానమ్మ తదితరులు పాల్గొన్నారు.

13న మండల,పట్టణ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-డోన్ : ఈ నెల 13వ మండల,పట్టణ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి పులి శేఖర్ ఒక ప్రకటన లో తెలిపారు.డోన్ మండల కౌన్సిల్ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు. మండలం పట్టణంలో ప్రజా సమస్యలను పైన చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించి పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.

విధులకు హాజరు కాకుంటే చర్యలు తప్పవు

విశాలాంధ్ర - డోన్ రూరల్: విధులకు లకు హాజరు కాకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని ఆర్ డీ ఓ వెంకటరెడ్డి అన్నారు. చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరి రివిజన్ కార్యక్రమంలో భాగంగా, స్పెషల్ కాంపెయిన్‌గా ఈ శనివారం మరియు ఆదివారం రెండు రోజులు బిఎల్ ఒలందరు వారి వారి పోలింగ్ కేంద్రం పరిధిలో ఉదయం 8.00 నుండి నుండి సాయంత్రం 7.00 వరకు ఇంటింటి సర్వే కార్యక్రమం 75 శాతం పూర్తి చేయవలెనని తెలిపారు.ఈ స్పెషల్ కాంపెయిన్ రోజులలో ఎవరైనా బిఎల్ఓలు హాజరు కాని పక్షంలో ఎలక్షన్ రూల్స్ ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు.డోన్ తహసిల్దార్ విద్యాసాగర్, బేతంచెర్ల తాసిల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి మరియు ప్యాపిలీ తాసిల్దార్ చంద్రశేఖర వర్మ పాల్గొన్నారు.

ఈ పంట యాప్ నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : రైతులు వేసిన పంటను రైతు భరోసా కేంద్రాలలో ఈ పంట యాప్ నందు నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటలు వేసిన వెంటనే పొలం పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పుస్తకం జిరాక్స్ లు తీసుకొని రైతు భరోసా కేంద్రాలలో పంట నమోదు చేయించుకోవాలన్నారు. ఈ విధంగా చేయించడం వలన రైతులకు ఉచిత పంటల బీమా, మద్దతు ధర, పంట నష్టపరిహారం, పంట కొనుగోలు ప్రభుత్వ పథకాలు అర్హత పొందుతారన్నారు. ఈ సమావేశంలో డిఆర్సి ఏవో హేమలత, పశు సంవర్ధక శాఖ అధికారి అరుణ, అడ్వైజరీ బోర్డు మెంబర్స్, రైతులు, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి యోగ జట్ల ఎంపిక పోటీలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని టీబి రోడ్ లో ఉన్న ఆవుల పుల్లారెడ్డి యోగా హాల్ నందు ఈనెల 13న ఆదివారం నంద్యాల రెండవ జిల్లా స్థాయి యోగ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ ఆవుల విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 8 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాలు అలాగే 45 సంవత్సరాలు పై బడిన వయస్సు వారికి, బాల బాలికల, స్త్రీ పురుషుల విభా గంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులను సెప్టెంబర్ రెండో వారం కర్నూలు జిల్లాలో జరగబోయే 48వ రాష్ట్రస్థాయి యోగా పోటీలకు నంద్యాల జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. జిల్లా స్థాయి యోగ పోటీలకు వచ్చేవారు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ లేదా బోనఫైడ్ సర్టిఫికెట్ తెచ్చుకో వాలన్నారు. పూర్తి వివరాలకు 9866136324, 9440826259 ఫోన్ నెంబర్లను సంప్రదించాల న్నారు. నంద్యాల జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులుబాలకృష్ణ,కార్యదర్శి హనుమంత రెడ్డి పాల్గొన్నారు.

విద్యాసంస్థలు యాప్స్ పేరుతో దోపిడీని అరికట్టాలి

విశాలాంధ్ర- డోన్ : పట్టణంలోని నారాయణ, శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న దోపిడీ చాలాదన్నట్లు, కొత్తగాయాప్స్ పేరుతో వేల రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దోచుకుంటున్నారని నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా(ఎన్ఎస్‌యూఐ) జిల్లా నాయకులు తెలుగు విజయకుమార్, నియోజకవర్గ నాయకులు సునీల్,మధులు అన్నారు. శుక్రవారం డోన్ ఎంఈఓ ప్రభాకర్‌కి వినతిపత్రం అందజేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిన నారాయణ, శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థలు మరో కొత్త దోపిడీకి పాల్పడుతుంటే ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. తల్లిదండ్రుల నుంచి ఒక్కో విద్యార్థికి 1500 రూపాయలు యాప్ కోసం చెల్లించాలని విద్యార్థులు తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారని ,కానీ ప్రభుత్వ అధికారులు మాత్రం ఆ కార్పొరేట్ విద్యాసంస్థలపై ఎటువంటి చర్య తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్, మధు, రవి ,జగన్ ,సాయి ,నవీన్ పాల్గొన్నారు.

నా భూమి నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం

విశాలాంధ్ర - నంద్యాల : నా భూమి నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మునిసిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి కోరారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో కమిషనర్ రవిచంద్రారెడ్డి మాట్లాడుతూ భారత 75 వసంతాలు పూర్తి చేసుకున్నందున గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు అజాది కా అమృత్ మహోత్సవంలో నిర్వహిస్తున్నదని , ఇందులో భాగంగా నా భూమి నాదేశం నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమమును

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల ఆదేశాల మేరకు నంద్యాల పట్టణంలోని మునిసిపల్ కార్యలయంలో శనివారం శిలాఫలక ఆవిష్కరణ, పంచప్రాణ ప్రతిజ్ఞ, వసుదకు వందనం కార్యక్రమలు నిర్వహించి స్వాతంత్ర సమర యోధులను, వారి కుటుంబ సభ్యులను సన్మాన కార్యక్రమం అదే విధంగా జెండా ఎగరవేసి వందనం సమర్పణ చేయుటకు జరుగుతోందని తెలిపారు. అదే రోజు 75 మొక్కలను వసుదకు వందనం కార్యక్రమము నందు మొక్కలను నాటటం జరుగుతున్నది. ఈ కార్యక్రమునకు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు హజరై విజయవంతం చేయవలసినదిగా కోరారు.

నియోజవర్గ స్థాయి సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - బనగానపల్లి : తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బనగానపల్లె నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం బనగానపల్లె మాజీ శాసనసభ్యులు బీసీ జనార్ధన్‌రెడ్డి, నియోజకవర్గం పరిశీలకులడు బాజీ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ వెరిఫికేషన్, మినీ మేనిఫెస్టో, వైసీపీ ప్రభుత్వం దురాగాతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పలు సూచనలు చేశారు. నంద్యాల జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు బొబ్బల గోపాల్ రెడ్డి, పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, పట్టణ అధ్యక్షుడు కాసింబాబు, భూషన్న,వార్డుమెంబర్ అల్తాఫ్ బనగానపల్లె నియోజకవర్గంలోని 5 మండలాల క్లస్టరు, యూనిట్ ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.

గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చింతకుంట్ల 25, 1వ వార్డు పరిధిలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

జరిగింది. ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి గ్రామంలోకి చేరుకోగానే ఆయా వార్డుల వైకాపా నాయకులు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గంగుల ఇంటింటికి వెళ్లి వారి దగ్గిర సంక్షేమ పథకాలను వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు 97% నెరవేర్చారని ప్రజల దృష్టికి తీసుకెళ్లారు. సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్ తోనే సాధ్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, విద్యుత్ ఏఈ కంబగిరి, చింతకుంట్ల శివనాగిరెడ్డి తో పాటు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

అండగా ఉంటా అధైర్య పడవద్దు

విశాలాంధ్ర - అవుకు : మండలంలోని చనుగొండ్ల గ్రామానికి చెందిన కంకర సత్యనారాయణ రెడ్డి సతీమణి కంకర రామలక్ష్మమ్మ (65) అనారోగ్య కారణంగా మృతి చెందింది. విషయం తెలుసుకున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే,సీనియర్ నాయకులు బిజ్జం పార్థసారధి రెడ్డి శుక్రవారం చనుగొండ్ల గ్రామానికి చేరుకొని మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతురాలు బిజ్జానికి సమీప బంధువు కావడం విశేషం. కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు.బిజ్జం వెంట మారం భాస్కర్ రెడ్డి,కాట్రెడ్డి వెంకటేశ్వర రెడ్డిలు ఉన్నారు.

యాగంటి క్షేత్రంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర -బనగానపల్లి : మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి క్షేత్రంలో శుక్రవారం నాడు సిసి రోడ్ల పనులు ప్రారంభించారు. ముందుగా ఆలయ అధికారులు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఓ చంద్రశేఖర్ రెడ్డి,ఆలయ చైర్మన్ తోట బుచ్చి రెడ్డి అర్చకులు చిన్నుస్వామి,రాఘవేంద్రస్వామి పాల్గొన్నారు.

మల్లన్న హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు భక్తులు గత 28 రోజుల నుండి సమర్పించిన కానుకలను శుక్రవారం లెక్కించడం జరిగింది ఈ లెక్కింపులో 3,43,68,091 రూపాయల నగదు 172 గ్రాముల400 మిల్లీగ్రామ్ ల బంగారు 10 కేజీల 350 గ్రాముల వెండి మరియు విదేశీ కరెన్సీ స్వామి అమ్మవారికి రాబడిగా లభించాయి ఈ హుండీ లెక్కింపు అంతా కూడా సీసీ కెమెరాల పరిరక్షణలో భద్రత సిబ్బంది పర్యవేక్షణలో నిర్వహించటం జరిగిందని కార్య నిర్వహణ అధికారి ఎస్ లవన్న తెలిపారు.

గొర్రెల పెంపకంపై శిక్షణ

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా : మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో

శుక్రవారం గొర్రెల పెంపకం దారులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి 130 మంది గొర్రెల పెంపకం ధరలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమానికి డాక్టర్ ఏడి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ జానకి ,డాక్టర్ ఎస్ ప్రశాంతి, డాక్టర్ శ్రీనివాసులు ,డాక్టర్ సుమన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రేడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సన్న జీవాల్లో వచ్చే వ్యాధుల గురించి గొర్రెలు పొట్టేళ్ల పిల్లల సంరక్షణ ఆదాయం పెంచడం గురించి వారికి వివరించారు. సన్న జీవాలలో మేలైన యాజమాన్య పద్ధతుల గురించి వారికి తెలిపారు. పొట్టేళ్లలో పేడ పరీక్ష రక్త పరీక్షల ప్రాముఖ్యత అంతర మరియు బాహ్య భరణ జీవుల ప్రాముఖ్యత నివారణ గురించి గొర్రెల పెంపకం దారులకు వారు వివరించారు. శిక్షణకు హాజరైన గొర్రెల పెంపకం దారులకు ప్రశంస పత్రాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్ ,నవీన్ కుమార్ ,వెంకటరమణ, లోకేష్, సుదీర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని కేపీ తండా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీవో మహబూబ్ దౌలా,ఈవోపీఆర్డీ సుదర్శన్ రావు తనిఖీ చేశారు. స్థానిక అంగన్వాడీ పరిధిలో సంపూర్ణ పోషణ కిట్లు పూర్తిస్థాయిలో పంపిణీ చేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రం పరిధిలో గర్భిణులు,బాలింతలకు అందాల్సి సేవలు తప్పకుండా అందాలని తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీబాయి పాల్గొన్నారు.

దోమల నివారణకు స్ప్రే

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలో దోమల బెడద ఎక్కువగా ఉన్నందువలన 23 వార్డు కౌన్సిలర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్ప చక్ర చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం దోమల నివారణకు స్ప్రే చేయడం జరిగింది. వార్డులో ప్రజలు దోమల వల్ల డెంగు, మలేరియా, టైఫాయిడ్, వైరస్ లాంటి విష జ్వరాలు రాకుండా దోమల నివారణకు పొగ మందు చేయడం జరిగిందన్నారు. రోడ్లు, నీళ్లు, సమస్యలను వెంటనే అక్కడికి అక్కడే పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు.

శాంతి ర్యాలీ విజయవంతం చేయండి

విశాలాంధ్ర - బనగానపల్లి : మణిపూర్ రాష్ట్రంలో జరిగిన అన్యాయాలకు అక్రమాలకు వ్యతిరేకంగా ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి శాంతి ర్యాలీ ప్రారంభమవుతుందని ప్రజా సంఘాల నాయకులు ప్రజలు మరియు గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా గిరిజన సమాఖ్య అధ్యక్షుడు కలింగిరి రాముడు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ కార్యదర్శి పెద్ద మునయ్య,రాష్ట్ర వడ్డెర సంఘ కార్యదర్శి శిల్పి సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టుకు డాక్టర్ శంకర్ శర్మ చేయూత

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : నగరంలోని శ్రీరామ్ నగర్ ఆయన స్వగృహంలో అనారోగ్యానికి గురై గుండె ఆపరేషన్ చేయించుకున్న సీనియర్ జర్నలిస్ట్ మధును పరామర్శించి డాక్టర్ శంకర్ శర్మ రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. సీనియర్ వైద్యులు శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రాణాయానము, యోగాసనం చేయాలని, మాంసాహారాన్ని తగ్గించి ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తినాలని సూచించారు.నా వంతుగా జర్నలిస్టులకు చేదోడు వాదోడుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టు లు సరైన సమయంలో భోజనం చేయక,సరైన సమయంలో నిద్రాహారాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహిస్తున్నారు. వారు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ జె ఎఫ్ ఫోటో వీడియో జర్నలిస్టులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని గద్దె దింపుదాం

విశాలాంధ్ర- పత్తికొండ : కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపుదామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్యలు పిలుపునిచ్చారు. శుక్రవారం కన్యకా పరమేశ్వర కళ్యాణ మండపంలో సీపీఐ పత్తికొండ నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశం సీపీఐ మండల కార్యదర్శి డి రాజా సాహెబ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామ చంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య లు మాట్లాడుతూ మోదీ అధికారంలోకి రాకముందు తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగ, రైతాంగ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, అధికారం చేపట్టి ఏడు సంవత్సరాలు పూర్తయిన కూడా, ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను బహుళ జాతి కంపెనీలకు అప్పనంగా అప్పగించేందుకు పూను కోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. బిజెపి పాలనలో దళితులు, మైనార్టీలు, మహిళల పైన దాడులు పెరిగిపోతున్నాయని,మోడీ విధానాలు దేశానికి ప్రమాదకరంగా మారుతున్నాయని, రాష్ట్రాల హక్కులను హరించే విధంగా చీకటి జీవోలను తీసుకువచ్చేందుకు ప్రయత్నించడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల పేరుతో అభివృద్ధిని గాలికి వదిలి వేశారని, సంక్షేమం తో పాటు అభివృద్ధి కూడా జరగాలన్నారు.జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించి తక్షణమే పూర్తి చేసి సాగు, తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవా స్థిరీకరణ పనులను పూర్తి చేసి,106 చెరువులకు నీళ్లు నింపాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసేందుకు సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ నుండి బస్సు యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు.కర్నూలు జిల్లాలోబస్సుయాత్ర సెప్టెంబర్1,2 తేదీలలో ప్రవేశిస్తుందని, పార్టీ శ్రేణులు బస్సుయాత్ర విజయవంతం చేసేందుకు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేపట్టాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, కారుమంచి, తుగ్గలి, మద్దికేర మండల కార్యదర్శులు సుల్తాన్, నాగరాజు, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, తిమ్మయ్య, పెద్ద ఈరన్న, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వెంకటరాముడు, శాఖా కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

హెూరాహెూరీగా కూరగాయల మార్కెట్ వేలం

విశాలాంధ్ర - ఆస్పరి : మండలంలోని కైరిప్పల గ్రామంలో స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణంలో శుక్రవారం నిర్వహించిన కూరగాయల మార్కెట్ వేలం పాట హెూరాహెూరగా సాగింది. సర్పంచ్ కాసారం తిమ్మక్క ఆధ్వర్యంలో ఈ కూరగాయల మార్కెట్ వేలం పాటను నిర్వహించారు. ఈ వేలం పాటలో 9 మంది పాటదారులు పాల్గొనగా బోయ గోపాల్ రూ.8.72 లక్షలకు పాట పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిమ్మక్క, మాజీ డైరెక్టర్ బీటెక్ వీరభద్రి, పంచాయతీ కార్యదర్శి రామ్మూర్తి లు మాట్లాడుతూ పంచాయతీ తీర్మానం మేరకు గ్రామంలో ఉన్న దేవాలయాల అభివృద్ధి కోసం వేలం పాటలో వచ్చిన సగం నగదు రూ.4.36 లక్షలు కేటాయిస్తున్నామని తెలిపారు. మిగిలిన నగదు రూ.4.36 లక్షలు పంచాయతీకి జమ చేస్తామన్నారు. గతంలో కంటే ఈ సంవత్సరం గ్రామపంచాయతీకి రెండు లక్షల రూపాయలు పైగా అదనంగా ఆదాయం సమకూరినట్లు వారు తెలిపారు. గ్రామ పంచాయతీ నిబంధనల మేరకే వేలం పాటను దక్కించుకున్న కాంట్రాక్టర్ నడుచుకోవాలన్నారు. ఈ వేలంపాటలో ఎంపీటీసీ లక్ష్మీ, లక్ష్మన్న, గ్రామంలో పెద్దలు వీరేష్ స్వామి, బండ్రోతు శ్రీనివాసులు, వీరేష్, ఓంకారయ్య, శేషిరెడ్డి, ఉరుకుందు, రంగన్న, పరిశీరాముడు, పులికొండ, నరసింహులు, రామాంజనేయులు, ఉరుకుందు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వానికి తప్పకుండ రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్‌లో కొత్త గా ఏర్పాటు అయిన మెడికల్ కాలేజీ సీట్లులో యస్ సి,యస్‌టి, బీసీ, మైనారిటీ ల రిజర్వేషన్లు తీసేయడం నీ పతనానికి ప్రతీక అని జిల్లా నాయకులు మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక ప్రకటనలో మాలమహానాడు రాయలసీమ అధ్యక్షులు సి. రంగయ్య ఘాటుగా స్పందించారు. జూలై 19, 2023 న జగన్ ప్రభుత్వం విడుదల చేసిన జీవో 107 దేనికి సంకేతం అని మాలమహా నాడు రాయలసీమ అధ్యక్షులు రంగయ్య ప్రశ్నించారు. మెడికల్ కాలేజీ లకు తండ్రి పేరు పెడితే సరిపోదు అని తండ్రి బాటలో నడవాలని రిజర్వేషన్ లో సీట్లు కేటాయించి 107 జి ఓ వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. 2023-24 విద్యా సంవత్సరం నుండి ఇకపై ప్రభుత్వ మెడికల్/డెంటల్ కళాశాలల్లో నింపబోయే సీట్లలో ఇప్పటి వరకు ఉన్న విధానానికి మార్పులు చేస్తూ కొత్తగా సెల్ఫ్ - ఫైనాన్సింగ్ మరియు ఎన్ ఆర్ ఐ కోటా అనే రెండు కొత్త క్యాటగిరి లను చేర్చి వాటికి 50% సీట్లు కేటాయించిందనియస్ యఫ్ -35%శాతం మరియు ఎన్ ఆర్ ఐ -15%శాతం అని 50% శాతం గల ఈ రెండు కొత్త కేటగిరీలకు రిజర్వేషన్లు వర్తించవు అని స్పష్టం చేయడం బాధాకరం అని మీరు కేంద్ర ప్రభుత్వం తో కుమ్మక్కై దళితులకు ద్రోహం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు రాజోలప్ప, జిల్లా నాయకులు మల్లేష్, ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు పరమేష్ యువనాయకుడు రఘు తదితరులు పాల్గొన్నారు.

నిందితునికి 20సం. కఠిన కారాగార శిక్ష

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : కుమార్తెఅని కూడా చూడకుండా అత్యాచారంచేసిన దుర్మార్గునికి కోర్టు 20 సంవత్సరాలు జైలు శిక్ష, 2వేలు జరిమాన వేస్తూ శుక్రవారం తీర్పు ఇచ్చింది. నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం నందివర్గం మండలంకు చెందిన ఒక బాలిక ఇంటర్ ఇంటర్ చదువుతుంది. ఇంట్లో ఎవరు లేని సమయంలో తండ్రి తన కుమార్తెను బలవంతం చేసి అత్యాచారం చేశాడు. ఈవిషయం తన తల్లికి చెపితే తల్లితోపాటు తమ్మున్ని .నిన్ను చంపుతానని బెదిరించడంతో బాలిక బయపడి ఎవరికి చెప్పలేదు. చివరకు జరిగిన విషయం తల్లికి తెలియచేయడంతో ఆమె నందివర్గం పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితున్ని అరెస్టుచేసి కోర్టులో హాజరు పరచారు. నేరం రోజు కావడంతో శుక్రవారం కర్నూల్ ఫోక్సో కోర్టు జడ్జి భూపాల్ రెడ్డి తీర్పును వెల్లడించారు 20 సంవత్సరాలు కఠినంగా శిక్ష 2000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు ప్రాసిక్యూషన్ తరుపున పిపి వెంకటేశ్వర్ రెడ్డి వాదించారు.

600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

విశాలాంధ్ర -హెూళగుంద : మండలంలోని నేరణికి తాండ కొండలో 600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. శుక్రవారం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణనాయక్, గురు ప్రసాద్, పెద్దన్న, రాజ గోపాల్‌లు నాటు సారా తయారీల పై మెరుపు దాడి చేసి 40బిందెలను ధ్వంసం చేశారు . 600 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. 10లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. మండలంలో ఎవరైనా సరే అసాంఘిక కార్యకలాపాలకుపాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు.

శ్రావణ మాస ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి

విశాలాంధ్ర - ఆదోని : శ్రావణమాసం ఉత్సవాలకు భక్తులకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పేర్కొన్నారు. శుక్రవారం కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో క్షేత్ర స్థాయి లో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతతో పాటు బారికేడ్లు, సిసి ఫుటేజ్ కెమెరా ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు అనంతరం ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ సి.సి ఫుటేజ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ తో పాటు ఆదోని సబ్ కలెక్టర్ పరిశీలించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 17 నుండి సెప్టెంబర్ 14 వరకు జరిగే శ్రావణమాస ఉత్సవాలకు ఊరుకుంద ఈరన్న స్వామి వారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, విద్యుత్, శానిటేషన్, పార్కింగ్, బారికేడ్లు, బస్సు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. భక్తులకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఉత్సవ సమయంలో ఎమ్మార్పీ ధరలు కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి ఉత్సవాలను విజయవంతంగా చేయాలని అధికారులకు సూచించారు. అంతకుముందు ఊరుకుంద ఈరన్న స్వామి దర్శించుకునేందుకు వచ్చిన జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ , ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ వారికి ముందుగా ఆలయ పెద్దలు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఊరుకుందు ఈరన్న స్వామి మూలబృందావనంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయం వారు శేష వస్త్రం కప్పి ఫలమంత్రాక్షితలు ఆశీర్వాదించారు. డిఎస్పి శ్రీనివాసులు, తహశీల్దార్ రామేశ్వర రెడ్డి, దేవాదాయ శాఖ ఈవో వాణి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత భూ హక్కు - భూ రక్ష పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర, పెద్దకడబూరు : మండల పరిధిలోని మేకడోన, బాపులదొడ్డి గ్రామాలలో శుక్రవారం ఎంపీడీఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భూ హక్కు - భూ రక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి లు హాజరయ్యారు.మాట్లాడుతూ గ్రామంలో తమ ఇళ్లకు సంబంధించి శాశ్వత హక్కును ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కల్పించారన్నారు. ఇది ఇంటి యజమానులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని మరో మారు ఆదరించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బాలనాగిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి, మంత్రిని చేసుకొని నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకోవాలని వారు కోరారు. అనంతరం లబ్ధిదారులకు యాజమాన్య ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కృష్ణ గౌడ్, చిన్న మహాదేవ, వైసీపీ నాయకులు గజేంద్రరెడ్డి, విజయేంద్ర రెడ్డి, పూజారి ఈరన్న, చంద్రశేఖర్,జాము మూకన్న, గొర్రెల ఫెడరేషన్ జిల్లా డైరెక్టర్ కె యల్లప్ప, మహాదేవ, మూకిరెడ్డి, ఈరన్న, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - ఆస్పరి : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో

శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. ఎంపీపీ సుంకర ఉమాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు సభ్యులు పలు సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. మండలంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, సి డబ్ల్యూ స్కీం కింద అన్ని గ్రామాలకు త్రాగునీరు అందించాలని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ వారు విద్యార్థి బస్సులను నడపాలని, పలు గ్రామాలకు లింకు రోడ్లు ఏర్పాటు చేయాలని తంగరడోన ఎంపీటీసీ నరసప్ప సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అట్టేకల్లు గ్రామ పంచాయితీ ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు పంచాయతీ భవనాన్ని ఏర్పాటు చేయలేదని, అధికారులు ఎవరు సర్పంచ్ మాట వినడం లేదని, గ్రామంలో నెలకొన్న సమస్యలను ఇంచార్జి పంచాయితీ కార్యదర్శి పట్టించుకోవడంలేదని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఎవరు పట్టించుకోవడంలేదని సర్పంచ్ లత నిలదీశారు. మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సమావేశానికి మండల స్థాయి అధికారులు రాకపోవడం చాలా సిగ్గుచేటని, సమావేశానికి హాజరుకాని అధికారులకు నోటీసులు అందజేసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోవాలని పలువురు ప్రజాప్రతినిధులు ఎంపీపీ, ఎంపీడీవోలను కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రాణమ్మ, డిప్యూటీ తాసిల్దార్ గాయత్రి, ఏవో నరేంద్ర కుమార్, ఎంఈఓ రాజేంద్రప్రసాద్, ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మలాదేవి, ఎపిఓ కళ్యాణ్ చక్రవర్తి, ఏపిఎం రాఘవేంద్ర, మండల ఏఈలు నరేష్, మల్లికార్జున, యమునప్ప, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ప్రభుత్వం అంటూ రైతులను ముంచేస్తున్నారు

విశాలాంధ్ర - నందవరం : మా ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అనిచెప్పి రైతుల కోసం నిర్మించిన ప్రాజెక్టు కడగొమ్మును పగలగొట్టడం సిగ్గుచేటు అని,టీడీపీ నాయకులు గడ్డం నారాయణ రెడ్డి, నాగరాజు గౌడ్ ,కాశిం వలి,బండెస్వామి, దేశాయ్ గురురాజరావ్,అన్నారు. శుక్రవారం నందవరం మండలంలోని గురురాఘవేంద్ర చిలకలడోన ప్రాజెక్టు లో ప్రభుత్వ అధికారులు రాత్రికి రాత్రి కూల్చిన కడగొమ్మును వారు రైతులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఏ ప్రభుత్వం అయినా ప్రాజెక్టులను కట్టడం చూసాము కానీ ఈ వైసీపీ ప్రభుత్వం నందవరం మండలంలో మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి, రైతుల సాగునీటి కోసం గురురాఘవేంద్ర ప్రాజెక్టు ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో మాచాపురం గ్రామం దగ్గర చిలకలడోన ప్రాజెక్టు ఏర్పాటు చేశారని, దీని ద్వారా రైతులు పంట పొలాలు పండించుకునేవారని తెలిపారు. నీరు ఎక్కువ అయి పరిసర పొలాలు నీటమునుగుతున్నాయి అని చెప్పి ప్రాజెక్టు కడగొమ్మును అధికారులు రాత్రికి రాత్రి పగలగొట్టడం జరిగిందని,అన్నారు.

కట్టడం చేతగాని వారు ఇలా పగలగొట్టడం ఏంటీ అని ప్రశ్నించారు. ఒక వేళ నిజంగా పంటలు నీట మునుగుతుంటే రైతులకు నష్టపరిహారం అందించాలి తప్ప ప్రాజెక్టులు కూల్చడం ఏంటి అని పేర్కొన్నారు. దీనిపై రైతులతో కలసి ఎంతవరకైనా పోరాడతామని అన్నారు.పగలగొట్టిన కడగొమ్మను యధావిధిగా నిర్మించాలని తెలిపారు. టీడీపీనాయకులురామన్నగౌడ్,వలి,రైతులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలి

విశాలాంధ్ర - పత్తికొండ : పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న సబ్జెక్టులకు ఉపాధ్యాయులను నియమించాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సి.జి.రాజశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆదర్శ పాఠశాల విద్యార్థులతో కలిసి బైపాస్ రోడ్డు కూడలిలో ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేరుకే ఆదర్శ పాఠశాల అని, పాఠశాలలో దాదాపుగా 700

మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, ప్రధానమైన సబ్జెక్టులు బోధించేందుకు పాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థుల చదువులు కుంటు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా అధికారులు స్పందించి ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. జనసేన నాయకులు అభిరామ్, వీరేష్, రాజు, రమేష్, చిరంజీవి,వెంకటరాముడు,ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్దికెర ఏఈగా రఫీక్ అహ్మద్

విశాలాంధ్ర -మద్దికేర : మండల కేంద్రమైన మద్దికేర పరిధిలోని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌గా రఫిక్ అహ్మద్ కొత్తగా బాధ్యతలు తీసుకున్నట్లు శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఇంజనీర్ మాట్లాడుతూ మండల పరిధిలో విద్యుత్తు కు సంబంధించిన పలు సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. వీలైనంత వరకూ పై అధికారులతో మాట్లాడి మండల పరిధిలో ఉన్న పలు విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

నగరంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర - కర్నూలు బళ్ళారి చౌరస్తా : నగరంలోని 132కెవి సబ్ స్టేషన్ వద్ద నిర్వహణ పనులు, 2వ శనివారం మెయింటెనెన్స్ లైన్ పనుల దృష్ట్యా, డి1 సబ్‌డివిజన్ బిఎఫ్ఎఫ్ లోని క్రింది ప్రాంతాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని డివిజ నల్ ఇంజనీర్ రమేష్, డి ఈ రాజా రామ్మోహన్ రెడ్డిలు తెలిపారు.సెంట్రల్ విభాగంలో ప్రభుత్వం. జెన్ హాస్పిటల్, కంటి ఆసుపత్రి, భాగ్య నగర్, బంగారుపేట, ఎల్ఐసి, రెవర్ వ్యూ కాలనీ, చాణక్యపురి కాలనీ, మాంటిస్సోరి స్కూల్ ప్రాంతం, బుధవరపేట ప్రాంతం, కలెక్టర్ కార్యాలయం పక్కన నర్సింగ్ హాస్టల్. జోహరపురం రోడ్డు, విద్యానగర్, గాంధీ నగర్,ఎన్ ఆర్ పేట, ధర్మా పేట,శ్రీనివాస నగర్, భాగ్య నగర్, బంగారుపేట, ప్రకాష్ నగర్, సంకల్‌బాగ్, కొత్తపేట, సాయిబాబా సంజీవ నగర్, ఎల్ బి. ఎస్ .నగర్, చిదంబరరావు వీధి, కురువ వీధి, ఖండేరి, ఖల్లా, కింగ్ మార్కెట్, మధ్వ వీధి,పాత బస్టాండ్ ప్రాంతం, వడ్డెగేరి, ఖడక్‌పురా, బి రోడ్ సెక్షన్‌లో ఇందిరాగాంధీనగర్, ఎస్బిఐ ఎల్ఎసి కాలనీ, సీతారామ నగర్, ఎస్ఎపి క్యాంపు, పంప్ హౌస్ ఏరియా, మార్కెట్ యార్డ్, 190 పోలీస్ క్వాటర్స్, బాబా బృందావన్ నగర్, నిర్మల నగర్, గురురాఘవేంద్ర నగర్, శ్రీనివాస నగర్ (జంగాల కొట్టలు ఏరియా), గోపి నగర్, వాసవి నగర్, టీవిఎస్ షో రూమ్ బ్యాక్ సైడ్,సంతోష్ నగర్, వెంకటరమణ కాలనీ, రామలింగేశ్వర నగర్, అశోక్ నగర్, మమత నగర్, విజయలక్ష్మి నగర్, సమతా నగర్, స్టాంటన్ పురం, మామిదా లపాడు రహదారి, బాలాజీ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

డాక్టర్ రాయపాటి శ్రీనివాస్‌కు అంతర్జాతీయ అవార్డు

విశాలాంధ్ర- కర్నూల్ సిటీ : చైనా దేశానికి చెందిన జింగ్ హాంగ్ ఉషా అకాడమీ అంతర్జాతీయ సంస్థ అధ్యక్షులు వింగ్ హాంగ్ వాంగ్ అంతర్జాలం ద్వారా 2022-2023 సంవత్సరానికి గాను సుపీరియర్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్నట్లు నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ వృత్తి విద్యలపై శిక్షణ ,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా యువతను ప్రోత్సహించడం, పర్యావరణం పై కార్యక్రమాలు నిర్వహించడం,యువతకు లీడర్షిప్ డెవలప్మెంట్ పై కార్యక్రమాన్ని నిర్వహించడం, మహిళా సాధికారికత పై టైలరింగ్ మరియు ఇతర స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం మరియు ఇంటర్నేషనల్ నైస్ నెట్వర్క్ ఇండియా ద్వారా అంతర్జాతీయ స్థాయిలో ప్రపంచ శాంతి, మానవ హక్కుల పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం లాంటి సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు రావడం జరిగిందన్నారు. సమాజంపై మరింత బాధ్యతను పెంచిందని రాయపాటి శ్రీనివాస్ తెలిపారు.

ఈ పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర- పత్తికొండ : ప్రతి రైతు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని వి.ఎల్.వరలక్ష్మి తెలిపారు. శుక్రవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల వ్యవసాయ సలహా మండలి సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని, ప్రభుత్వం ద్వారా వచ్చే వ్యవసాయ శాఖ పథకాలను ప్రతి రైతు కు అందే విధంగా చూడాలన్నారు. ఈ పంట నమోదు చేయించుకొని రైతులకు ఉచిత పంటల బీమా పథకం, రైతు భరోసా, పీఎం కిసాన్ వంటి ప్రభుత్వ సబ్సిడీలు వర్తించవని తెలిపారు. గ్రామాలలో రైతులకు అందుబాటులో ఉండి పంటలను నాశనం చేసే చీడపీడలు, తెగుళ్ల నివారణ పద్ధతులను ఎప్పటికప్పుడు తెలపాలని సూచించారు. రైతులకు అవసరమయ్యే వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను గ్రూపుల ద్వారానే కాకుండా వ్యక్తిగతంగా కూడా అందజేసే విధంగా సలహా మండలి సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. రైతు భరోసా కేంద్రాలలో రైతులకు అవసరమయ్యే అన్ని రకాల యూరియా, డిఏపి, కాంప్లెక్స్ వంటి ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏ డి ఏ విజయ్ మోహన్, డి ఏ ఓ టెక్నికల్ ఏవో శారదమ్మ, మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటరాముడు, సలహా మండలి సభ్యులు గాంధీ రెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

దేవనకొండ : గ్రామాలలోని వ్యవసాయఅధికారుల ఈ క్రాప్ సక్రమంగా

నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిణి (డిఎఓ)వరలక్ష్మీ అన్నారు. శుక్రవారం దేవనకొండ పరిసర పొలాలను ఎఓ సురేష్‌బాబు,శారధ లతో కలిసి పంటలను పరిశీలించారు. ఖరీఫ్ సీజన్లో వేసిన పత్తి,వేరుశనగ పంటలకు తెగుళ్ళ బారినుండి కాపాడేందుకు అదికారుల రైతులకు సుచనలు,సలహాలు ఇవ్వాలన్నారు. ఈ పంట నమోదు చేయించుకోవడంతో పంటల బీమా, ఇన్పుట్ సబ్సిడీ, బ్యాంకులో పంట రుణాలు, ఇతర పథకాలు లబ్ధిచేకురడం జరుగుతుందన్నారు. దేవనకొండకు చెందిన శేకర్ అనే రైతు సిసిహెచ్ 369అనే పత్తి పంట సాగు చేయడంతో పరిశీలించి తెగులు,రసం పీల్చు పురుగులను ఎలా నివారించు కోవాలో తెలిపారు. ఎఈఓ యోగి, విఏఎలు మల్లికార్జున, మునిస్వామి,రైతులు సదాశివరావు, వేణు, శ్రీరాములు,ఉన్నారు.

జనరిక్ మెడిసిన్ పోస్ట్ మంజూరు

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మధిర సహకార సొసైటీ సంఘం ఆధ్వర్యంలో జనరిక్ మెడిసిన్(పియంబిజెకె)పోస్ట్ మంజూరు అయినట్లు శుక్రవారం ఆ సంఘం అధ్యక్షుడు ఎస్కె ప్రతాప్ రెడ్డి ప్రకటన ద్వారా విలేకరులకు తెలిపారు.బిఫార్మసీ,డి ఫార్మసీ చదివి ఉత్తీర్ణత పొందిన వారు మాత్రమే అర్హులవుతారని తెలియజేశారు. లింగ బేధం లేకుండా ఒక ఉద్యోగి అవసరమని అర్హులు గమ నించగలరు అని తెలిపారు. సందేహం ఉన్న వారుపూర్తి వివరాల కోసం ఫోన్ నెంబర్:9182151615ను సంప్రదించి తమరి సందేహాన్ని తెలుసుకోగలరని విజ్ఞప్తి చేశారు. ఈనెల 16లోపు ఉద్యోగం కోసం అర్హులైన వ్యక్తులు పూర్తి వివరా లు,డాక్యుమెంట్స్‌సహాతీసుకువచ్చిఆకర్షణీయమైనవేతనాన్ని పొందగలరన్నారు.

తమ పాలనలో అభివృద్ధి చేసి చూపిస్తా

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మండలంలోని బల్లెకల్ గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ముల్లకప్పలు దిబ్బలు రోడ్డుపై ఉన్న గుంతలు ఏర్పడడంతో గ్రామ సర్పంచ్ లోకేష్ చేసింది సహాయంతో శుక్రవారం మరమ్మతులు చేపట్టారు. సర్పంచ్ అయినా కాల వ్యవధిలో చిరస్థాయిగా గుర్తుండిపోయే విధంగా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపించేందుకు సిద్ధంగా ఉన్నానని, గ్రామ ప్రజల సహకారం ఎంతగానో అవసరమన్నారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డి సంపూర్ణమైన సహకారం అందిస్తున్నారని తెలిపారు.రోడ్లువిస్తరణ,పలు అభివృద్ధికొన్ని ఒడిదుదుకులు వస్తున్న ఎవరు ఏమనుకున్నా సరే పనులు మాత్రం ఆగే ప్రసక్తి లేదని సూచించారు.